ఘనంగా శక్తి పరిరక్షణ దినోత్సవం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఆర్ట్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం శనివారం ఎనర్జీ లిటరసీ సస్టెయినబుల్ ఫ్యూచర్ అనే అంశంపై వివిధ కార్యక్రమాలు చేపట్టింది. ఎనర్జీ లిటరసీ ట్రైనింగ్ సర్టిఫికెట్ కోర్స్‌ను ప్రారంభించింది. స్వరాజ్ ఎనర్జీ ఫౌండేషన్ భాగస్వామ్యంతో మూడు గంటల వ్యవధి గల ఈ సర్టిఫికెట్ కోర్సు ద్వారా ప్రతి ఒక్కరూ శక్తి పరిరక్షణ అంశాలు వినియోగం సూచనలు తెలుసుకుంటారని ప్రతి ఒక్కరూ ఈ కోర్సులో చేరి శక్తి అక్షరాస్యులుగా మారాలని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ శక్తి పరిరక్షణ శాఖ పోర్టల్‌లో ఎనర్జీ కన్జర్వేషన్ ప్రతిజ్ఞ చేసి ధ్రువపత్రం పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు మొక్కను నాటి దానితో సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని సూచించారు.

కోడి గుడ్డు అ'ధర'హో

- రిటైల్ ధర రూ.7.00
- హోల్‌సేల్ ధర రూ.5.80
- చికెన్ ధరలు స్వల్పంగా పెంపు
- పండుగలతో పౌల్ట్రీ రైతులకు స్వల్ప ఊరట

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గుడ్డు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రిటైల్ మార్కెట్‌లో రూ.7 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. కార్తీక మాసం వెళ్లినా కూరగాయల ధరలు కొండదిగనంటున్నాయి. తాజా పరిస్థితుల్లో కోడి గుడ్డు ధరలు కూడా కొండెక్కడంతో కొనుగోలుదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గతేడాది ఇదే సీజన్‌లో కోడిగుడ్డు ధర రూ.6 కాగా ప్రస్తుతం రూ.7కు చేరింది.

గుడ్డుకు కనీసం రూ.6 చెల్లిస్తేనే గిట్టుబాటు

ప్రస్తుతం పెరిగిన ధరతో ఏ మాత్రం ఊరట లభించడం లేదు. కనీసం రూ.6.00 చెల్లిస్తే కొంత మేర గిట్టుబాటు అవుతుంది. మేత ధరలు, విద్యుత్ బిల్లులు పెట్టుబడి ఖర్చు కారణంగా ఉత్పత్తి ఖర్చు రూ.5.50కు చేరింది. రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రంగానికి ఇచ్చినట్లుగానే విద్యుత్ సబ్సిడీ సౌకర్యం కల్పించాలి. కోళ్ల పరిశ్రమ పెద్ద తరహా పరిశ్రమ కిందకు రాదు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా గుర్తించాలి. విద్యుత్ సంస్థ నుంచి రాయితీ అమలు చేస్తే రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఆదా అవుతుంది. దీంతో కొంత ఊరట లభించే అవకాశం ఉంది.

- కెవి.ముకుంద రెడ్డి, పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు.

రెండేళ్లుగా పౌల్ట్రీ పరిశ్రమ నష్టాల్లో ఉండటంతో రైతులు కొత్త బ్యాచ్‌లు వేయలేదు. దీంతో ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. జనవరి 1, క్రిస్మస్ నేపథ్యంలో కేకుల తయారీకి వినియోగించడం, మరో వైపు కార్తీక మాసం ముగియడంతో ధరలు పెరిగాయని మరో కారణమని వ్యాపారులు చెబుతున్నారు. తమకు హోల్‌సేల్ రూ.5.85 మాత్రమేనని చెల్లిస్తున్నారని రైతులు చెబుతున్నారు. జిల్లా పౌల్ట్రీ పరిశ్రమ నాలుగేళ్లుగా నష్టాల్లో ఉంది. గత నెలలోనూ కోడి గుడ్డు హోల్‌సేల్ కేవలం రూ.4.50 మాత్రమే. అయితే ప్రస్తుతం పెరుగుదల ఊరటనివ్వగా కొనుగోలుదారులకు మాత్రం చుక్కలు కన్పిస్తున్నాయి. 2017లో గుడ్డు ధర రికార్డు స్థాయిలో రూ.5.45కి చేరింది. తాజాగా హోల్‌సేల్ ధర రూ.5.85కు చేరటంతో కొత్త రికార్డును నమోదు చేసింది. ఉమ్మడి జిల్లాలో వ్యవసాయం తరువాత పెద్ద పరిశ్రమగా పౌల్ట్రీ ఉంది. సుమారు 300 పౌల్ట్రీ ఫారాలు ఉండగా, దాదాపు 1.40 కోట్ల కోళ్ల పెంపకం సాగుతుంది. 1.10 కోట్ల గుడ్ల ఉత్పత్తి అవుతున్నాయి. 40 శాతం మేర గుడ్లు స్థానిక మార్కెట్లలో వినియోగిస్తుండగా 60 శాతం గుడ్లు ఈశాన్య రాష్ట్రాలైన ఒరిస్సా బీహార్ బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. కనీసం రూ.6.00 రైతులకు లభిస్తే నష్టాల నుంచి కొంతమేర కోలుకోగలమని రైతులు చెబుతున్నారు. గుడ్డు ఉత్పత్తికి రూ.5.50 వెచ్చిస్తున్నట్లు వివరించారు. కోళ్లకు వినియోగించే మేత, దాణా ఖర్చులు ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగాయి. మొక్కజొన్న, సోయా దాణాను అధికంగా వాడుతుంటారు. మొక్కజొన్న దాణా టన్నుకు ఏడాదిలో రూ.18 వేల నుంచి రూ.25 వేలు, సోయా రూ.50 వేల నుంచి రూ.80 వేలకు పెరిగింది. దీంతో దాణా ఖర్చు రెట్టింపైంది. అదే స్థాయిలో ధర పెరగకపోవడంతో నష్టాలు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. 2019కి పూర్వం దాణా రేటు తక్కువగా ఉండటంతో ఖర్చు తగ్గి రైతులు లాభాలు పొందారు. గడిచిన నాలుగేళ్లలో దాణా, ఇతర ఖర్చులు రెండింతలు పెరగడంతో నష్టాలు చవిచూస్తున్నారు. మరోవైపు ఇక్కడి గుడ్డు ఎగుమతులు జరిగే ఈశాన్య రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, యూపీ, కోల్‌కత్తా వంటి రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. సబ్సిడీలు, రాయితీలు కల్పిస్తున్నాయి. దీంతో కొన్నిసార్లు స్థానిక మార్కెట్‌పైనే ఆధారపడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో గత రెండేళ్ల నుంచి కోళ్ల ఫారాల్లో నష్టాల కారణంగా కొత్త బ్యాచ్‌లు వేయడం లేదు. పాతకోళ్లతోనే నడుస్తుండటంతో గుడ్ల సామర్థ్యం తగ్గి ధరల పెరుగుదలకు ఒక కారణమని తెలుస్తోంది. కార్తీక మాసం అనంతరం చికెన్ ధరలు స్వల్పంగా పెరిగాయి. గత నెలలో కేజీ రూ.150 కాగా దశల వారీగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం కేజీ రూ.220కి చేరింది.

ఇంధన పొదుపు వారోత్సవాలను ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి

ఇంధన పొదుపు వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఎపి ఇపిడిసిఎల్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు జరగనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను శనివారం స్థానిక వై.జంక్షన్‌లో జెండా ఊపి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపి రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ రూపొందించిన జాతీయ ఇంధన వారోత్సవాల పోస్టర్‌ను మంత్రి దుర్గేష్, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మనం విద్యుత్ వథా చేస్తే భవిష్యత్ తరాలకు అంధకారాన్ని మిగిల్చిన వారమవుతామని తెలిపారు. ఇంధన ప్రాముఖ్యతను, ఆదా చేయవలసిన విధానాలను మంత్రి దుర్గేష్ వివరించారు. ప్రతి ఒక్కరికీ ఇంధనం పొదుపుపై అవగాహన తప్పనిసరి అని తెలిపారు. సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఇడి బల్బులను వాడదామని తద్వారా 60 శాతం పైగా విద్యుత్ ఆదా చేద్దామని పిలుపునిచ్చారు. నేటి సత్సంకల్పమే రేపటి వెలుగుల సహకారం అని పేర్కొన్నారు. విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా చేయవచ్చని సూచించారు. అంతేగాక కరెంటును ఆదా చేస్తే భావితరాలకు భరోసానిచ్చిన వారవుతామని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని మంత్రి సూచించారు. సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని మంత్రి అన్నారు. ఇంధనం పొదుపు వల్ల డబ్బు ఆదా చేసుకోవచ్చన్నారు. ప్రధానంగా ఎలక్ట్రిసిటీ, బొగ్గు, డీజిల్, పెట్రోల్ విషయంలో ప్రత్యామ్నాయం ఆలోచించాలన్నారు. క్రమంగా శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూనే సౌర శక్తిని వినియోగించుకునేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ఇంటిపై సోలార్ పలకల ఏర్పాటుతో ఎవరికి వారే విద్యుత్ తయారు చేసుకొని తద్వారా ఎలక్ట్రిసిటీ వాడకాన్ని తగ్గించాలి అని సూచించారు. ఇంధన వనరుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదీ అని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ఇంధనం పొదుపు విషయంలో ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఇంధన పొదుపు మీద ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో నిర్వహించిన సమావేశంలో విజన్ @ 2047ను ప్రారంభించారన్నారు. ఇందుకు సంబంధించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు అమలులో భాగంగా పది సూత్రాల అంశాలను చక్కగా అర్థమయ్యే విధంగా విశదీకరించారని తెలిపారు. అందులో ఇంధనం పొదుపు కూడా ఒక భాగంగా ఉందన్నారు. భవిష్యత్తు అభివృద్ధిలో విద్యుత్ చాలా అవసరమని, దాన్ని పొదుపు చేయడం ద్వారా అధిగమించవచ్చన్నారు. ఒక యూనిట్ విద్యుత్తును ఆదా చేయటం వల్ల రెండు యూనిట్ల ఉత్పత్తి భారం తగ్గుతుందన్నారు. విద్యుత్ సంబంధిత బల్బులు ఇతర పరికరాల కొనుగోలు సమయంలో తక్కువ విద్యుత్తును వినియోగించేలా చేస్తే విద్యుత్ ఆదా పెరుగుతుందన్నారు. వ్యవసాయ, గృహ అవసరాలకు సంబంధించి సోలార్ విధానాన్ని వినియోగంలోకి తెచ్చే విధంగా ప్రమోట్ చేస్తున్నామని, తద్వారా విద్యుత్ ఆదా అవుతుందని తెలిపారు. ఇంధనం పొదుపు వల్ల భవిష్యత్తు అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ మాట్లాడుతూ భావితరాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపును ఆదా చేసి పునాదులు వేద్దాం అన్నారు. విద్యుత్ శాఖ ఎస్ఇ కె.తిలక్ కుమార్, ఇఇలు ఎన్. సామ్యూల్, వై.డేవిడ్, వై.నారాయణ అప్పారావు, డి.శ్రీధర్ వర్మ పాల్గొన్నారు.

డ్రెయినేజీ నీటితో రోగాల వ్యాప్తి

ప్రజాశక్తి-కడియం

డ్రైన్లలో నీరు రోడ్లపై ప్రవహిస్తోందని, పిల్లాపాపలతో రోగాల బారిన పడుతున్నామని వేమగిరి కోకోకోలా ఫ్యాక్టరీ సమీపంలోని దేవి జనార్ధన్ నగర్ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, ఇదే వీధిలో చిన్నారులు నిత్యం వెళ్లే అంగన్వాడీ కేంద్రం ఉందని, అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లేందుకు నరకయాతన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. కొన్ని నెలలుగా పరిస్థితి ఇలాగే ఉందని, కనీసం డ్రైన్లలో ఉన్న చెత్తను తొలగించడం లేదని, చిన్నపాటి వర్షం వస్తే చాలు ఈ వీధులు చెరువులను తలపిస్తున్నాయని, దోమలు విజంభించి దాడి చేయడంతో అనేక రోగాల బారిన పడుతున్నామని వాపోయారు. ఎన్నికల్లో తప్ప ఏ ప్రజాప్రతినిధీ ఇటువైపు కన్నెత్తయినా చూడటం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామానికి సర్పంచ్ లేకపోవడం, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ ప్రత్యేకాధికారిగా వ్యవహరించడంతో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తారని ఆశలతో ఉన్న తమకు నిరాశే

డ్రెయినేజీ నీటితో నిండిన వీధి

ప్రశాంతంగా నీటి సంఘం ఎన్నికలు

నీటి సంఘం ఎన్నికలు జిల్లాలో శనివారం ప్రశాంతంగా, ఏకగ్రీవంగా ముగిశాయి.

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉండ్రాజవరం మండలంలో నాలుగు సంఘాలు, నలుగురు అధ్యక్షులు, నలుగురు ఉపాధ్యక్షులు, మొత్తం 48 మంది టెరిటోరియల్ కౌన్సిల్ మెంబర్లుగా విధులు నిర్వర్తిస్తారన్నారు. తహశీల్దారు పిఎన్‌డి.ప్రసాద్ తెలిపారు. మండలంలోని ఉండ్రాజవరం, సత్యవాడ, పసలపూడి, వేలివెన్ను కేంద్రాల్లో అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణను ఆయన పరిశీలించారు. వేలివెన్ను సంఘానికి బూరుగుపల్లి శ్రీనివాసు, బొడ్డు వెంకట రవితేజ, ఉండ్రాజవరం పాలడుగుల సత్య వెంకటరామరాజు, కంటిపూడి రాంబాబు, సత్యవాడ కోమట్లపల్లి వీర్రాజు, చాట్రాది నాగేశ్వరరావు, పసలపూడి బలుసు వెంకటరత్నం, మద్దిపాటి శ్రీను అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు పిఒలుగా పి.సాయిరామ్ ప్రసాద్, దుర్గారావు, పి.రామలింగేశ్వరరావు, చోళ రాజు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.

గోకవరం గోకవరం మండలంలోని 23 నీటి సంఘాలకు ఎన్నికలు ప్రశాంతంగా, ఏకగ్రీవంగా నిర్వహించినట్లు తహశీల్దారు సాయి ప్రసాద్ తెలిపారు. వీటిలో 20 చెరువులు, 3 సూరంపాలెం కాలువలు ఉన్నాయని తెలిపారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, నలుగురు డైరెక్టర్స్‌తో 138 మందితో ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు.

కడియం మండలంలో కడియం, మురమండ నీటిసంఘాలు ఏకగ్రీవమయ్యాయి. శనివారం జరిగిన ఎన్నికల్లో ఎటువంటి ఇబ్బందులు, పోటీ లేకుండానే ప్రశాంతంగా ముగిశాయి. కడియం నీటిసంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులుగా చిక్కాల ఈశ్వరరావు, సూరపురెడ్డి జానకిరామయ్య, మురమండ నీటిసంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులుగా గన్ని రామారావు, కలిదిండి సూర్యనారాయణ ఎన్నికయ్యారు.

రాజానగరం మండలంలో ఆరు నీటి సంఘం ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల ఎన్నికలు నిర్వహించామని తహశీల్దార్ లక్ష్మీలావణ్య తెలిపారు. రాజానగరం నీటి సంఘం అధ్యక్షుడు అబ్బిరెడ్డి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, గాడాల కలవచర్ల ఎత్తిపోతల పథకం సంఘం అధ్యక్షుడు అడబాల వీర వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బి.పరమేశ్వరి, కలవచర్ల సంఘం అధ్యక్షుడు కొయ్యలమూడి వెంకటేశ్వరరావు, జి.ఎర్రంపాలెం తమ్మరాజు చెరువు సంఘం అధ్యక్షురాలు ఎన్.ధనలక్ష్మి, ఉపాధ్యక్షుడు అడబాల వివి.సత్యనారాయణ, కొండగుంటూరు సిల రామయ్య చెరువు సంఘం అధ్యక్షుడు పి.సూరిబాబు, ఉపాధ్యక్షురాలు కామిరెడ్డి దుర్గ, నరేంద్రపురం గోపి చెరువు అధ్యక్షుడు సుంకర సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు కర్రి శివ అరుణ్ కుమార్ ఎననికైనారని తహశీల్దార్ తెలిపారు.

గోపాలపురంలో ఏకగ్రీవంగా ఎన్నికైన నీటి సంఘం అధ్యక్షులు

గోపాలపురం మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. తహశీల్దారు కె.అజయ్‌బాబు, ఇరిగేషన్ ఎఇ రాహుల్ భాస్కర్ మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాల్లో 11 చెరువులు సంబంధించి ప్రెసిడెంట్లను, వైస్ ప్రెసిడెంట్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. నూతన కార్యవర్గం సభ్యులను అన్ని గ్రామాల నాయకులు సన్మానించారు.

సీతానగరం మండలంలో ఐదు నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్‌గా రఘుదేవపురం గ్రామానికి చెందిన వేగి శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. 30 మంది సభ్యులుగా పుష్కర ఎత్తిపోతల పథకానికి సంబంధించి నాగంపల్లి, తొర్రిగడ్డ ఎత్తిపోతలకు సంబంధించి పురుషోత్తపట్నం, చినకొండేపూడి, రఘుదేవపురం, మునుకూడలి నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. నాగంపల్లి నీటి సంఘానికి అధ్యక్షుడిగా ముండ్రు ఫణి రాజా వరప్రసాద్, వాకాడ సత్యనారాయణను ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. పురుషోత్తపట్నం నీటి సంఘానికి అధ్యక్షునిగా మందపాటి జగపతి రామకృష్ణంరాజును, వేములపల్లి శ్రీనివాసరావును ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. చినకొండేపూడి నీటి సంఘానికి అధ్యక్షునిగా కోనే శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా ఉండవల్లి వీర వెంకట్రావు, రఘుదేవపురం నీటి సంఘానికి అధ్యక్షునిగా వేగి శ్రీనివాసరావును, ఉపాధ్యక్షురాలిగా వాకాటి నాగమణిని, మునికూడలి నీటి సంఘానికి అధ్యక్షురాలుగా నిడదవోలు మంగతాయారు ఉపాధ్యక్షుడిగా కంద్రగడ్డ రామారావును ఎన్నుకున్నారు.

నల్లజర్ల మండలంలో ఏడు నీటి సంఘాలు, అధ్యక్ష ఉపాధ్యక్షులు, సంఘానికి ఆరుగురు సభ్యులు చొప్పున మొత్తం ఏడు సంఘాలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తహశీల్దారు పి.కృష్ణారావు తెలిపారు. తెలికిచర్ల గ్రామంలో పెద్ద చెరువు సంఘానికి అధ్యక్షునిగా వంకిన రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షునిగా మేకా రామకృష్ణ, గుండెపల్లి సప్లయ్ ఛానల్‌కు ఉన్నమట్ల శ్రీనివాసరావు. ఆలపాటి శివరామకృష్ణ, అనంతపల్లి సప్లయ్ ఛానల్‌కు చింత ఏసుబాబు. గగ్గల మీరా శ్రీనుబాబు, పోతవరం సీతమ్మ ఆవకు మండ శ్రీనివాసరావు, జి.రామారావు, మారెళ్లమూడి వీరమ్మ చెరువుకు అల్లూరి రాధాకృష్ణ, మానుకొండ ధర్మారావు, నల్లజర్లలోని. నల్ల, ఎర్రచెరువు సంఘానికి పేరం శ్రీనివాస్, ముత్తిన సత్యనారాయణ, ప్రకాశరావుపాలెం కంబాలమ్మ చెరువుకు అప్పసాని సూర్యచంద్రరావు, పేరం కృష్ణ ఎన్నికైనట్టు ఆయన తెలిపారు. ఎన్‌డిఎ కూటమి ఆధ్వర్యంలో ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులు సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలికిచర్ల సర్పంచ్ బండి చిట్టి, టిడిపి నాయకుడు వాకాల అంజి, సుంకర సుబ్బారావు, జనసేన నాయకులు రుద్ర శ్రీనివాస్, బండి సుబ్బారావు, గోపిశెట్టి అప్పలకొండ, ఎడవల్లి శ్రీను, జడ సూరయ్య, ఆకుల శ్యామ్, వివేకానంద, మేక శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోరుకొండ మండలంలోని 25 చెరువులకు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఏకగ్రీవమయ్యాయి. పుష్కర మెయిన్ కాలువ, సూరంపాలెం మెయిన్ కాలువకు సంబంధించిన నీటి సంఘాల అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఏకగ్రీవమయ్యాయి. పుష్కర మెయిన్ కెనాల్ కేశవరం అధ్యక్షులుగా అడపా వీరబాబు, కాపవరం అధ్యక్షులుగా జాజుల రాము, నరసాపురం అధ్యక్షులుగా పెదపాటి మారీశ్వరి, దోసకాయలపల్లి అధ్యక్షులుగా పోలేపల్లి రామారావు, సూరంపాలెం కెనాల్ కణుపూరు అధ్యక్షులుగా వెలిచేటి గంగరాజు, గాదరాడ అధ్యక్షులుగా చిక్కిరెడ్డి ఏసుబాబు ఎన్నికయినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఏనుగుగోతుల చెరువు అధ్యక్షులుగా ఆకుల విష్ణు, బలరామయ్య చెరువు అధ్యక్షులుగా చొంగా వీర వెంకట కుమారి, పులిగొయ్య చెరువు అధ్యక్షులుగా రాంపల్లి వీర వెంకట రమణ, నడిమి చెరువు అధ్యక్షులుగా పిల్లా వీర వెంకట్రావు, సాంబడు చెరువు అధ్యక్షులుగా పంచాడి వెంకట సత్యనారాయణ, అప్పయ్య చెరువు అధ్యక్షులుగా చంద్రు విజయకుమారి, మండూరి వారి చెరువు అధ్యక్షులుగా జాజుల శ్రీరామచంద్రమూర్తి, రామస్వామి చెరువు అధ్యక్షులుగా చొంగా మంగాదేవి, దేముడు చెరువు అధ్యక్షులుగా ఉప్పలపాటి వరలక్ష్మి, పెద్ద ఊర చెరువు అధ్యక్షులుగా మార్ని సురేష్, జగ్గప్ప చెరువు అధ్యక్షులుగా సూదిన సుష్మ, కూర్మన్న చెరువు అధ్యక్షులుగా శిల్పరశెట్టి అప్పలరాజు, కూర్మన్న చెరువు అధ్యక్షునిగా మండపాక విష్ణుమూర్తి, కరకట్ట చెరువు అధ్యక్షులుగా గణసాల సురేష్, పాత్రుడు చెరువు అధ్యక్షులుగా అడపా సత్యనారాయణ, పాపయ్య చెరువు అధ్యక్షునిగా సూరంపూడి సూరిబాబు, కృష్ణమాచారి చెరువు అధ్యక్షునిగా కాటూరి రామ్మోహన్ రావు, రాజు చెరువు అధ్యక్షులుగా నడిపల్లి ఫణికర్, తమ్ముడు చెరువు అధ్యక్షులుగా పూసల సీతారాముడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పుష్కర మెయిన్ కాలువ అధ్యక్షులుగా ఎన్నికయిన అడపా వీరబాబును రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అభినందించారు.

కడియంలో ఏకగ్రీవంగా ఎన్నికైన నీటి సంఘం అధ్యక్షులు

దేవరపల్లి మండలంలో 5నీటి సంఘాలకు ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించినట్టు తహశీల్దార్ కె.రాజ్యలక్ష్మి తెలిపారు. ఎన్నికల్లో త్యాజంపూడి నీటి సంఘం ప్రెసిడెంట్‌గా కొమ్మిరెడ్డి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్‌గా కోయిలమూడి బుల్లబ్బాయి ఎన్నికయ్యారు. దుద్దుకూరు నీటి సంఘం ప్రెసిడెంట్‌గా పాపోలు లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్‌గా కొడవలి శ్రీనివాస్, సంగాయగూడెం నీటి సంఘం ప్రెసిడెంట్‌గా కురుకూరి విష్ణుమూర్తి, వైస్ ప్రెసిడెంట్‌గా ఆచంట శేషగిరిరావు, యర్నగూడెం నీటి సంఘం ప్రెసిడెంట్‌గా పుట్ట రామారావు, వైస్ ప్రెసిడెంట్‌గా కారుమంచి వెంకటేశ్వరరావు, యాదవులు నీటి సంఘం ప్రెసిడెంట్‌గా వీరిశెట్టి శివరామకృష్ణ, ఎన్నికైనట్టు తహశీల్దారు కె.రాజ్యలక్ష్మి తెలిపారు.

కార్టూ'నిజం'



మెగా డిఎస్‌సి శిక్షణా తరగతుల ప్రారంభం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని, అటువంటి రంగాన్ని ఎంచుకొని శిక్షణ పొందుతున్న డిఎస్‌సి అభ్యర్థులను రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. రాజమహేంద్రవరంలోని బిసి స్టడీ సర్కిల్‌లో నిర్వహిస్తున్న మెగా డిఎస్‌సి ఉచిత శిక్షణ తరగతులను మంత్రి కందుల దుర్గేష్ శనివారం ప్రారంభించారు. అన్ని రంగాల్లో ప్రతిభను ప్రదర్శిస్తున్న వెనుకబడిన తరగతుల కులాల విద్యార్థులు మరింత కష్టపడి చదివి భవిష్యత్తులో అద్భుతమైన ఉపాధ్యాయులుగా రాణించేందుకు ఇదొక సువర్ణ అవకాశమని, గొప్ప వేదిక అని మంత్రి పేర్కొన్నారు. బిసి స్టడీ సర్కిళ్లలో డిఎస్‌సికి అందిస్తున్న ఉచిత శిక్షణను బిసి అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్‌సి యాక్షన్ ప్లాన్‌లా త్వరలోనే బిసి యాక్షన్ ప్లాన్ తీసుకొస్తామని తద్వారా అవకాశాలను మరింత మెరుగు పరుస్తామని, అందుకు కూటమి ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో డిఎస్‌సి అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 16 వేల పైచిలుకు పోస్టులతో మెగా డిఎస్‌సి ప్రకటించిందన్నారు. అంతేగాక భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా రాణించేందుకు శిక్షణ ఇచ్చేలా స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసిందన్నారు. అభ్యర్థులు కష్టం, ప్రతిభను నమ్ముకుని ముందుకు వెళ్తే కూటమి ప్రభుత్వం నూటికి నూరు శాతం చేయూతనిస్తుందనిహామీ ఇచ్చారు. కష్టపడి చదివి డిఎస్‌సి సాధించి ఉపాధ్యాయులుగా రాణించాలని అభ్యర్థులకు సూచించారు. విజయానికి షార్ట్ కట్ అంటూ ఏమీ ఉండదని కష్టపడి చదవడమే విజయానికి ఏకైక మార్గమని ప్రేరేపించారు. 90 శాతం కష్టం, 10 శాతం అదృష్టం కలిసి వస్తే విజయం వరిస్తుందన్నారు. డిఎస్‌సి ఉచిత శిక్షణ తరగతులు 12 ఫిబ్రవరి 2025 వరకూ కొనసాగుతాయని తెలిపారు. పోటీతత్వంతో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు స్టడీ సర్కిల్స్ వేదికగా నిలుస్తాయన్నారు. కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ ఉండదని, బాగా చదివి కన్నవారికి పేరు తీసుకురావాలని అభ్యర్థులకు మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. 14 ప్రదేశాల్లో బిసి, ఎస్‌సి హాస్టల్స్‌లో సిఎస్‌ఆర్ ఫండ్ ద్వారా నిధులు వినియోగించి మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తున్న కలెక్టర్ ప్రశాంతిని మంత్రి దుర్గేష్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్స్ సంఖ్యకు కారణమైన అంశాన్ని గుర్తించి సంబంధిత సౌకర్యాల కల్పనకు కలెక్టర్ కృషి చేస్తున్న తీరుపై హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే ఎస్‌సి, బిసి హాస్టల్స్ మెరుగైన వసతులు కల్పించే దిశగా కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, పోటీ పరీక్షలలో విజయం సాధించడంలో సబ్జెక్టుపై అవగాహన, చిత్తశుద్ధి, దఢ సంకల్పం ఉండాలన్నారు. బిసి స్టడీ సర్కిల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం సిఎస్‌ఆర్ కార్యకలాపాల కింద పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. మెగా డిఎస్‌సి స్క్రీనింగ్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉచిత శిక్షణ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఇందుకోసం 220 మందికి ఇక్కడ శిక్షణా కార్యక్రమాలను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి స్ఫూర్తి పెంపొందించేలా అడుగులు వేస్తున్నట్టు తెలిపారు. ఆర్ట్స్ కళాశాలలో ఉన్న గ్రంథాలయం ఉస్మానియా తదితర విశ్వ విద్యాలయాలకు సరిసమానంగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శిక్షణా తరగతులకు హాజరయ్యే అభ్యర్థులకు ఆ గ్రంథాలయం పుస్తకాలు అందుబాటులో తీసుకుని రానున్నట్లు కలెక్టర్ తెలిపారు. సరైన మార్గదర్శనం ఉంటే పోటీ పరీక్షలలో విజయం సాధించడం సులభం అవుతుందని తెలిపారు. సిటీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి విద్యా ప్రమాణాలను పెంచే చిత్తశుద్ధి ఉందన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్‌సి ప్రకటించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఆర్.కృష్ణ నాయక్, బిసి స్టడీ సర్కిల్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఎఎన్.జ్యోతి, బిసి సంక్షేమ అధికారి పిఎం.రమేష్, సీనియర్ ఫ్యాకల్టీ సూర్య ప్రకాశరావు పాల్గొన్నారు.

డిఎస్‌సి శిక్షణా తరగతులను ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

చలి కాలంలో కరెంటు బిల్లుల మంట

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి

ఒక వైపు వణికిస్తున్న చలిలో కరెంటు బిల్లులు మంట మండుతోంది గత వారం రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుంచి 21 డిగ్రీల సెల్సియస్ మధ్యలో నమోదవుతోంది. 15 రోజుల క్రితం కనిష్ట ఉష్ణోగ్రతలు 21.7 డిగ్రీల వరకు ఉండగా, వారం రోజుల్లో గణనీయంగా పడిపోయాయి. మరో వైపు ఉదయం వేళల్లో పొగ మంచు కమ్మేస్తోంది. దీంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా నవంబరు మొదటి వారం నుంచే చలి పెరుగుతుంది. గడిచిన నెల రోజుల క్రమ క్రమంగా తీవ్రత పెరిగింది. సాయంత్రం వేళల్లో చలిగాలులు తీవ్రత ఎక్కువైంది. మధ్యాహ్నం సమయంలో ఎండ ఉంటున్నా చలిగాలి కారణంగా వేడి ఉండటం లేదు. చలితోపాటు గాలులు వీస్తుండటంతో చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఉబ్బసం, జలుబు, తదితర శ్వాసకోశ వ్యాధులు ఉన్నవారు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. చలిగాలులు వీస్తాయని, రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతాయని వాతావరణశాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాబోయే రోజులలో చలి తీవ్రత మరింత చలిపెరిగే అవకాశం ఉంది. మరో వైపు చలికాలంలోనూ కరెంటు బిల్లులు అధికంగా రావటంతో వినియోగదారులలో ఆందోళన వ్యక్తమవుతోంది.

అందరి చూపు ఎన్నికల వైపే

దశాబ్దకాలం తర్వాత ఎట్టకేలకు జరుగుతున్న సాగునీటి సంఘాల ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ప్రతిపక్ష వైసిపి ఇప్పటికే ఎన్నికలకు దూరంగా ఉన్నట్టు ప్రకటించిన నేపథ్యంలో అధికార పార్టీ అనుయాయులకే దక్కే పరిస్థితులు నెలకొన్నాయి. అదే విధంగా ఈ నెల 17వ తేదీన జరిగే డిస్ట్రిబ్యూషన్ కమిటీలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఉమ్మడి జిల్లాలో అత్యధిక మంది వ్యవసాయంపై ఆధార పడి జీవిస్తున్న విషయం విదితమే. గత కొన్ని సంవత్సరాలుగా కాల్వల ఆధునీకరణ పాలక ప్రభుత్వాలు అటకెక్కించాయి. పూడికతీత పనులకు సైతం నోచుకోకపోవటంతో తుప్పలు, అకాల వర్షాలకు పంట నష్టం జరగటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితులను అధిగమించేందుకు నూతన కమిటీలు ఏ మేరకు కృషి చేస్తాయో వేచి చూడాల్సి ఉంది.

విద్యార్థులలో పరీక్షల ఫియర్

విద్యార్థులలో పరీక్షల ఫియర్ మొదలైంది. ఈ వారంలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహించనున్నట్లు ఇప్పటికే విద్యాశాఖ షెడ్యూల్ ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తు మొదలవుతోంది. ఈ నేపథ్యంలో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు ఇప్పటికే పరీక్ష తరగతులు నిర్వహిస్తున్న విషయం విదితమే. మరో వైపు ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రభుత్వం సంకల్ప్ నిర్వహించి పాస్ పర్సంటేజీ పెంపునకు చేస్తున్న కృషి ఏ మేరకు ఫలించనుందో వేచి చూడాల్సి ఉంది. పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఫలితాల్లో రెండేళ్లుగా జిల్లా పూర్తిగా వెనుకబడిన విషయం విదితమే. గత పరిస్థితులు నుంచి పాఠాలను ఒక్కటిని ఈసారైనా మెరుగైన ఫలితాల దిశగా అడుగులు వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ విజయకేతనం

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపి మూర్తి విజయకేతనం ఎగుర వేయడంతో ఉపాధ్యాయ వర్గాల్లో హర్షం వ్యక్తమైంది. ప్రత్యర్థి గంధం నారాయణరావుపై 3,906 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలుపును కైవసం చేసుకోవడం ఉపాధ్యాయ వర్గాల్లో పిడిఎఫ్ అభ్యర్థుల స్థానాన్ని మరోసారి గుర్తు చేసింది. ఉపాధ్యాయ సమస్యలతో పాటు అనేక ప్రజాసమస్యల పై శాసన మండలిలో పిడిఎఫ్ అభ్యర్థులు గళం విప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యా విధానం ఫలితంగా పాఠశాల విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతున్న నేపథ్యంలో పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు ఆవశ్యకతను మరోసారి ఉపాధ్యాయులు గుర్తు చేశారు

యువకుని అనుమానాస్పద మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బెంగుళూరు బేకరికి చెందిన యువకుడు అనుమానాస్పద మృతి పై బేకరి యజమాని చేసిన ఫిర్యాదు మేరకు శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ఇవి.. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మార్కెట్ ప్రాంతంలోని హైస్కూల్ ఎదురుగా ఉన్న బెంగుళూరు బేకరిలో పనిచేస్తున్న చేతన్ గౌడ్ (19) బేకరీ యజమనితో కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నాడు. అయిదే అతను నివసిస్తున్న ఇంటిలో ఈ నెల 13వ తేదీ రాత్రి యజమానితో కలిసి గౌడ్ నిద్రించాడు. శనివారం ఉదయం గౌడ్ ఎంతకీ నిద్ర లేవకపోవడంతో అతనిని బేకరీ యజమాని లేపేందుకు ప్రయత్నించాడు. అయితే గౌడ్ నిద్రలేకపోవడంతో అతనిని హుటా హుటిన ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి యువకుడు గౌడ్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపాడు. దీనిపై బేకరీ యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వగా అనుమానాస్పద మతి గా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.గౌడ్ మృతికి కారణాలు తెలియరాలేదు.

లోక్ అదాలత్‌లో 273 కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కోర్టులలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 273 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కేసుల పరిష్కారానికి 3 బెంచ్‌లు ఏర్పాటు చేశారు. మొదటి బెంచ్‌కు 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్ర మౌళీశ్వరి అధ్యక్షత వహించగా సభ్యులుగా న్యాయవాది ఎ.ప్రభూజీ పాల్గొ న్నారు. 2వ బెంచ్‌కు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కె.దీపదైవకృప అధ్యక్షత ఊహించగా సభ్యులుగా న్యాయవాది కెఎంఎల్.గణేష్ పాల్గొన్నారు. 3వ బెంచ్‌కు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.హర్షవర్ధన్ అధ్యక్షత వహించగా న్యాయవాది ఎం.రాంబాబు సభ్యులుగా పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు 24, క్రిమినల్ కేసులు 119, మోటారు వాహనాల ప్రమాద కేసులు 2, ఫ్రీ లిటిగేషన్ బ్యాంకు కేసులు 12, ఫ్రీ లిటిగేసన్ బిఎస్ఎన్ఎల్ కేసులు 4, మనోవర్తి కేసులు 2, సారాయి కేసులు 110 వెరసి 273 కేసులు పరిష్కారమయ్యాయి. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.వినయ తేజ తాగునీరు, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు.ల

ప్రతిభను చాటుకునేందుకు 'యువ ఉత్సవ్' వేదిక

ప్రజాశక్తి - తాళ్లరేవు

యువత తమ ప్రతిభను చాటుకునేందుకు 'యువ ఉత్సవ్' వేదికగా నిలుస్తుందని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం పైడా కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం సానుకూల దృక్పథంతో పోటీలలో రాణించాల న్నారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. యువ ఉత్సవంలో ఏర్పాటు చేసిన మెడికల్, డిఆర్‌డిఎ, అగ్నిమాపక ఇతర శాఖల స్టాళ్లను జెసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ రావు, కళాశాల సెక్రటరీ నిత్యశ్రీరామ్, కాలేజీ ఇంక్యుబేషన్ డైరెక్టర్ వంశీ, యువత, యువతీ యువకులు పాల్గొన్నారు.

వైసిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా రూప

ప్రజాశక్తి - సామర్లకోట

పెద్దాపురం నియోజకవర్గం వైసిపి మహిళా అధ్యక్షురాలుగా సేపేని రూప ఎంపికయ్యారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు ఆశీస్సులతో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా నియమించినట్టు చెప్పారు. ఈ పదవి తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నియోజకవర్గంలో పార్టీ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు.

విద్యా దీవెన నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

తక్షణమే విద్యా దీవెన నిధులను తక్షణమే విడుదల చేయాలని వైసిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు డిమాండ్ చేశారు. శనివారం ప్రత్తిపాడు మాజీ ఎంపిటిసి సభ్యులు పత్రి రమణ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలలు అయినా నేటికీ విద్యార్థులకు విద్యా దీవెన నిధులను విడుదల చేయలేదన్నారు. కాలేజీ యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్ ఇస్తామని ఒత్తిడి తెస్తున్నారన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వల దొరబాబు, బొల్లు నాగేశ్వరరావు, మాగపు శివ, బొల్లు సత్యాలు పాల్గొన్నారు.

వల్లభ స్వామికి రూ.2.42 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం రూ.2.42 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యానిర్వ హణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.1,44,940, అన్నదాన విరాళాల ద్వారా రూ.63,175, కేశఖండన ద్వారా రూ,6969, తులాభారం ద్వారా రూ.550, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.27,075 వెరసి రూ.2,42,700 ఆదాయం సమకూరిందన్నారు.

అసాంఘిక కార్యక్రమాలపై చర్యలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామంలో ఈ నెల 17న జరిగే తీర్థంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని డిఎస్‌పి శ్రీహరిరాజు హెచ్చరించారు. శనివారం మురారి ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర్థానికి వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుడా ఏర్పాట్లు చేయాలన్నారు. సుమారు 50 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

నన్నయలో అథ్లెటిక్స్ పోటీల ముగింపు

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ యూనివర్సిటీ సెలక్షన్స్ పోటీలు శనివారంతో ముగిశాయి. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల అథ్లెటిక్స్‌లో భాగంగా రన్నింగ్, జంపింగ్, త్రోయింగ్ వంటి మూడు విభాగాల్లో మొత్తం 24 ఈవెంట్స్‌లో మెన్ అండ్ ఉమెన్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథి విసి ఆచార్య వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలేజ్ లెవెల్ స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించినట్టుగా ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలన్నారు. ప్రతిభవంతులైన క్రీడాకారులకు నన్నయ విశ్వవిద్యాలయం చక్కని వేదిక అవుతుందన్నారు. తరువాత వివిధ పోటీలలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీలను ప్రదానం చేశారు. అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ కళాశాల క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. ఉమెన్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీనిగోపన్నపాలెం ఎస్ఎస్ఆర్‌జిసిపిఇ, మెన్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని భీమవరం డిఎన్ఆర్ కాలేజ్ కైవసం చేసుకున్నాయి. యూనివర్సిటీ ఫాస్టెస్ట్ ఉమెన్ రన్నర్‌గా ఎస్.ఎస్.ఆర్.జి.సి.పి.ఇ. గోపన్నపాలెం వి.జయశ్రీ ట్రోఫీని అందుకున్నారు. యూనివర్సిటీ ఫాస్టెస్ట్ మెన్ రన్నర్‌గా డిఆర్‌కె.రెడ్డి గొల్లలమామిడాడ హెచ్.రాంబాబు ట్రోఫీని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ఆచార్య జి.సుధాకర్, ఆర్గనైజింగ్ చైర్మన్ కొండ్రు సుబ్బారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చొల్లంగి వెంకట సుబ్రహ్మణ్యం, నరసింహరాజు, ప్రమీలారాణి, సాల్మన్ దేవానంద్, బాలసత్యనారాయణ, బి.రామ్‌గోపాల్, ఫణీంద్ర, మూర్తి, బాషా, రత్నబాబు, విజయ్, నాగరాజు, సెలక్షన్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందుకుంటున్న ఆర్ట్స్ కాలేజ్ క్రీడాకారులు

113 నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లా పరిధిలో శనివారం నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికలలో 113 సంఘాలు ఏకగ్రీవం అయినట్టు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని 113 ప్రాదేశిక నియోజకవర్గాలు పరిధిలోని అన్ని ఏకగ్రీవం అయ్యాయని, డిసెంబర్ 17న ఆరు నీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికల నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు.

సోమవారం యథావిధిగా పిజిఆర్ఎస్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం డిసెంబర్ 16వ తేదీన సోమవారం యథావిధిగా నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మ.1.00 గంటల వరకూ ఫిర్యాదులను కలెక్టరేట్‌లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. రాజమహేంద్రవరంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని అన్నారు. భూ సంబంధ సమస్యల పరిష్కారం కోసం గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో అర్జీలను స్వీకరించడం, అర్హత కలిగిన వాటిని 33 రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు.

నేడు పొట్టి శ్రీరాములు వర్ధంతి

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం నివాళులు అర్పించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఉత్తర్వులు మేరకు కలక్టరేట్‌లో జిల్లా యంత్రాంగం తరపున ఉదయం 10 గంటలకు నివాళులు అర్పించనున్నట్టు తెలిపారు.

నన్నయలో సైంటిఫిక్ నిపుణుల సదస్సు

ప్రజాశక్తి-రాజానగరం

నేషనల్ సైంటిఫిక్ అడ్వైజరీ కమిటీ (ఎన్ఎస్ఎసి) నిపుణులతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ సైన్స్ అండ్ టెక్నాలజీ అధ్యాపకులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. భారతదేశం–ఇండో యూరోపియన్ సహకార ప్రాజెక్టులపై నేషనల్ సైంటిఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఇసి హాల్లో అధ్యాపకులతో నిర్వహించిన అవగాహన సదస్సులో విసి ఆచార్య వై.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ పలు రాష్ట్రాల్లోని సంస్థలకు చెందిన నిపుణులు పాల్గొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ లోని ఫండింగ్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివిధ అంశాలను నిపుణులు వివరించారు. కెమిస్ట్రీ, ఆక్వా కల్చర్, జియో సైన్సెస్ వంటి రంగాల్లో ఉన్న ఫండింగ్ ప్రాజెక్ట్‌లకు ఉన్న అవకాశాలను సూచించారు. తరువాత విసి ఆచార్య వై. శ్రీనివాసరావు నేషనల్ సైంటిఫిక్ అడ్వైజరీ కమిటీ నిపుణులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ నిర్వహకులు డాక్టర్ కెవి.స్వామి, సైన్స్ అండ్ టెక్నాలజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

నిపుణులను అభినందిస్తున్న విసి శ్రీనివాసరావు

యాజమాన్యం, కార్మికుల మధ్య రాజీ

ప్రజాశక్తి-బిక్కవోలు

బలభద్రపురం బ్లూ క్రాఫ్ట్ ఇండస్ట్రీస్ యాజమాన్యం, కార్మికుల మధ్య నెలకొన్న సమస్యపై ఆమోదయోగ్యమైన రాజీ కుదుర్చినట్టు ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. బ్లూ క్రాఫ్ట్ ఇండస్ట్రీస్‌యిఐ గతంలో దేవీ కార్న్ తర్వాత గాయత్రి, ప్రస్తుతం బ్లూక్రాఫ్ట్ మూడు యాజమాన్యాలు మారాయి. ఈ పరిశ్రమపై ఆధారపడి 119 మంది పర్మినెంట్ వర్కర్స్ గత 25 ఏళ్ల నుంచి జీవనం సాగిస్తున్నారు. వైసిపి హయాంలో ఈ ప్యాక్టరీని మూసేసి మిషనరీని బయటకు తరలించాలని ప్రస్తుత యాజమాన్యం సంకల్పించగా కార్మికులు అడ్డుకున్నారు. వర్కర్స్‌కి అండగా కమ్యూనిస్ట్ నాయకులు నిలిచారు. నాటి ప్రభుత్వ పెద్దలెవరూ వర్కర్స్‌కి సహకారం అందించకపోగా యాజమాన్యానికి అండగా నిలిచారు. కార్మికులు ఎంఎల్ఎ నల్లమిల్లిని కలిసి సమస్యను వివరించారు. నాటి నుంచి ఈ విషయంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడం, ఎన్నికల తర్వాత కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లి కార్మికశాఖ అధికారులచే పునర్విచారణ చేయమని ఆదేశించేలా ఎంఎల్ఎ కోరారు. శనివారం కమ్యూనిస్టు నాయకుల సమక్షంలో చర్చలు జరిపి రెండు మూడు ప్రతిపాదనలు చేశామన్నారు. మిషనరీని తరలించి కార్మికులకు పెద్దమొత్తంగా పరిహారం ఇప్పించడం, వేరే యాజమాన్యానికి అమ్మి ప్యాక్టరీని తిరిగి ఇదే వర్కర్స్‌తో నడపడంపై ప్రతిపాదించామని ఎంఎల్ఎ నల్లమిల్లి తెలిపారు. ప్రభుత్వం కార్మికులకు అండగా నిలుస్తుందని, గత ప్రభుత్వంలా యాజమాన్యాలకు కొమ్ముకాసే ప్రసక్తే లేదని ఎంఎలఎ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, కార్మికులు, ఫ్యాక్టరీ యాజమాన్యం పాల్గొన్నారు.

కార్మికులతో చర్చలు జరుపుతున్న ఎంఎల్ఎ

దాళ్వా సాగుకు సిద్ధం చేసిన నారుమడి

దాళ్వా సాగుకు ఏర్పాట్లు సిద్ధం

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలంలో 7500 ఎకరాల్లో వరి దాళ్లలో సాగుకు సిద్ధంగా ఉన్నట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి కె.గోపాలకృష్ణ తెలిపారు. నారుమళ్లు పూర్తయినవి, ఎంపియు 1121, పిఆర్ 126 వరి రకాలను సాగు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. నారుమళ్లలో తెగుళ్ల నివారణకు క్యాబేండాజిమ్ లీటర్ నీటికి 2 గ్రామ్ మందుని, పురుగు మందు అయిన క్లోరోపైరిఫోస్ లీటరు నీటికి 2 ఎంఎల్‌ను పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు.

6వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 6వ రోజుకు చేరింది. స్థానిక మున్సిపల్ సెంటర్లోని సమ్మె శిబిరాన్ని యూనియన్ జిల్లా నాయకులు సుంకర దుర్గాప్రసాద్, శ్రీను సందర్శించి మాట్లాడారు. గత 25 సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్నారన్నారు. అతి తక్కువ వేతనాలు పొందుతున్నారన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని, సెలవులు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు, కెవి.రమణ, ఎ.రామకృష్ణ, స్వామి, వి.భాస్కర్, బి.భద్రరావు, టి.సాయికృష్ణ, జి.నాగేశ్వరరావు, ఎస్‌కె.బషీర్, ఎన్.శివ, ఎం.భద్రరావు, బి.రవిచంద్రకుమార్, జి.సతీష్, ఎస్.సత్తిరాజు, పి.శ్రీను పాల్గొన్నారు

పడమర ఖండ్రిగలో ఉపాధి గ్రామ సభ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని పడమర ఖండ్రిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించారు. ఎస్ ఆర్ పి ఈ కనకారావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డిఆర్‌పి వి.సువర్ణరాజు గ్రామంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీలో సేకరించిన పనుల వివరాల చదివి వినిపించారు. ఉపాధి హామీ చట్టంలో జాబ్ కార్డు దారులు ప్రభుత్వం నిబంధనల ప్రకారం రెండు పూటల పని చేయాలని ఎపిఒ రవికిరణ్ ఉపాధి కూలీలకు సూచించారు. ఈ గ్రామ సభలో ఎంపిటిసి సభ్యురాలు పి.శేషారత్నం, ఎన్ఆర్ఇజిఎస్ జెఇ పి.రజిత్ సింగ్, టెక్నికల్ అసిస్టెంట్లు జె.లోవరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సునీత వీరమణి, ఉపాధి కూలీలు, మేట్లు పాల్గొన్నారు.

కొండబాబును సత్కరిస్తున్న సంఘం సభ్యులు

కొత్తకొండ బాబుకు ఘన సత్కారం

ప్రజాశక్తి-గోకవరం

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)ను ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తనను గుర్తించి ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిన ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఎంతో గౌరవంతో పాల్గొన్న ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకవరం ఆర్యవైశ్య సేవా సంఘం గౌరవాధ్యక్షుడు బత్తుల సత్తిబాబు, గోకవరం ఆర్యవైశ్య సేవ సంఘం అధ్యక్షుడు బత్తుల నానాజీ, బత్తుల వెంకన్న బాబు, ట్రెజరర్ బత్తుల సూరిబాబు, సంఘం మాజీ అధ్యక్షుడు ముమ్మిడివరపు నారాయణరావు, పసుమర్తి మరిడిరాజు, గోకవరం మాజీ ఉపసర్పంచ్ పసుమర్తి బుజ్జి, సోడిశెట్టి గోపి, బత్తుల టింకు, వాకచర్ల రవి పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం జగ్గంపేట ప్రధాన రహదారిపై రోడ్ మరమత్తుల పనులను టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎగా జ్యోతుల నెహ్రూ విజయం సాధించిన కొద్ది రోజుల్లోనే గోకవరం జగ్గంపేట రోడ్డు మరమ్మత్తులకు మోక్షం కలిగిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో భారీ వృక్షాలను అమ్ముకుని సొమ్ము చేసుకున్న నాయకులు రోడ్డు భద్రతను మరిచిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. ఇదే రోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్నప్పటికీ, అనేక మంది ప్రమాదాల బారిన పడినప్పటికీ, వివిధ రకాలుగా వార్తా కథనాలు వెలువడినప్పటికీ గత వైసిపి ప్రభుత్వం చలించలేదన్నారు. ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సమర్థవంతమైన నాయకత్వంలో గోకవరం జగ్గంపేట ప్రధాన రహదారికి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని తెలిపారు.

రోడ్డు పనులను పరిశీలిస్తున్న జ్యోతుల నవీన్ కుమార్

'అమరజీవి' సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - అమలాపురం

అమరజీ పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని సమైక్యభారతి జాతీయ సమన్వయకర్త పి.కన్నయ్య అన్నారు. అమలాపురం స్థానిక విష్ణు శ్రీ గ్రాండ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన శ్రీరాములు మహాత్మా గాంధీ ఆశయాలకొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. సమైక్య భారతి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు నేడు తెలుగు రాష్ట్రంతో పాటు భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు మూలకారకుడని అన్నారు. ఆదివారం అమలాపురం గడియార స్తంభం సెంటర్ లో అమరజీవి పొట్టి శ్రీరాములు 72 వర్ధంతి కార్యక్రమాలు సమైక్య భారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకులు సాలూరు వాసురావు, గురజాడ అప్పారావు ముని మనవడు ఎం.విజయ్ గోపాల్, మానసిక వైద్య నిపుణులు జి.గంగరాజు, నల్లా సత్య నారాయణ, గిడుగు రామ్మూర్తి ముని మనవడు గిడుగు నాగేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు.


ప్రగతి నర్సింగ్ హోమ్‌లో వైద్యసేవలు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రావులపాలెం

ఎన్‌టిఆర్ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ బండారు సత్యా నంద రావు అన్నారు. స్థానిక ప్రగతి నర్సింగ్ హోమ్‌లో శనివారం వైద్యులు కర్రి బల రామరెడ్డి, కర్రి సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వైద్య సేవలను ఎంఎల్ఎ బండారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం చంద్రబాబు ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎన్‌టిఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు, పేదలకు అందుబాటులో ఉండేందుకు కార్యాచరణ రూపొందించారని అన్నారు. ప్రజలు ఎన్‌టిఆర్ వైద్య సేవలను వినియోగిం చుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జడ్‌పిటిసి సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్, కవి.సత్య నారాయణ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, విక్టరీ సంస్థల అధినేత గొలుగూరి వెంకటరెడ్డి, మైగాపుల గురవయ్య నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

ప్రజాశక్తి - అమలాపురం

విద్యుత్ పొదుపుగా వినియోగిస్తూ, భావితరాలకు ఇంధన వనరులపై భరోసాను కల్పించాలని జెసి టి.నిషాంతి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్ట రేట్ నుండి గడియారపు స్తంభం వరకు నిర్వహించిన ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీని జెసి కలెక్టరేట్ నందు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ట్రాన్స్‌కో, సిబ్బంది ఇంధనాన్ని ప్రతి ఒక్కరూ పొదుపు చేయాలనే నినాదాలతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే భావితరాలకు సహజ వనరులను అందించేందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా ఇంధన పొదుపును ఆచరించాలన్నారు.ఇంధన సంరక్షణ సామర్థ్యాలు, ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ ఇంధన పొదుపు వారోత్సవాలను ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు ప్రతి ఏడాది ఇంధన పొదుపుకై వివిధ అంశాల పై కార్యక్రమా లు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఇంధన వాడకం నిత్యకృత్యంగా వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడు తున్నదన్నారు. మూడు నక్షత్రాలు నుంచి ఐదు నక్షత్రాలు రేటింగ్ కలిగిన విద్యుత్ గృహోపకరణాలు వినియోగించడం ద్వారా 30 శాతం విద్యుత్తును ఆదా చేయవచ్చునని ఆమె తెలిపారు. ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతపై అవగాహన పెంచాలన్నారు.

డాక్యుమెంటు పడిపోయినది

పల్నాటి సుభద్ర w/o లేట్ త్రిమూర్తులు D.no 6-2-25/3, గాంధీనగర్,అమలాపురం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నివాసి అయిన నేను **ది.10-11-2024**వ తేదీన అమలాపురం గాంధీనగర్ నుండి గడియార స్తంభం సెంటర్ కు నా భర్త లేట్ త్రిమూర్తులుకు చెందిన గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ డాక్యుమెంట్ అమలాపురం సబ్ రిజిస్ట్రర్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ డాక్యుమెంటు **నెం.302/2005** ను జిరాక్స్ తీసుకొనుటకు తీసుకుని వెళ్ళుచుండగా మార్గమధ్యలో జారి పడిపోయినది. ఎంత వెతికినా సదరు డాక్యుమెంటు దొరకలేదు.దొరికిన వారు ఈ అడ్రస్ కు అందజేయగలరు.

పల్నాటి సుభద్ర
W/o. లేట్ త్రిమూర్తులు, డో.నెం. 6-2-25/3,
గాంధీనగర్, అమలాపురం,
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్:9701587773